క్లుప్తంగా

రెవెన్యూ దరఖాస్తులపై సమీక్ష



బోధన్: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార పురోగతి పై మంగళవారం ఎడపల్లి తహసీల్దార్ ఆఫీస్‌లో సబ్ కలెక్టర్ వికాస్ మహతో సమీక్షించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి త్వరితగతిన పరిష్కారించాలని సూచించారు. జవాబుదారిగా, పారదర్శకంగా దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. తహసీల్దార్ దత్తాద్రి, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉత్తమ రైల్వే ఉద్యోగి అవార్డు అందుకున్న సంజీవయ్య



వేల్పూర్: వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన అంతర్జాతీయ వికలాంగుల బ్యాడ్మింటన్ క్రీడాకారుడు తలారి సంజీవయ్య మంగళవారం ఉత్తమ రైల్వే ఉద్యోగి అవార్డు అందుకున్నారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో సీనియర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన రైల్వేలో అందించిన సేవలకు గాను దక్షిణమధ్య రైల్వే చీఫ్ పర్సనల్ మేనేజర్ సిద్ధార్థకట్ట చేతుల మీదుగా అవార్డు పొందారు. సంజీవయ్య అవార్డు పొందడంపై సన్నిహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడా దుస్తులు అందజేత



వేల్పూర్: మండలంలో అంక్సాపూర్ హైస్కూలుకు 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ. 12 వేల విలువైన 40 క్రీడా దుస్తులు మంగళవారం అందజేశారు. పూర్వ విద్యార్థులకు హెచ్ఎం మల్లీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. స్కూలు అవసరాలు తీర్చేందుకు తమవంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అపర్ణ, సుమలత, సునీత, వసంత, యమున, ఉపాధ్యాయులు రఘునాథ్, సునీత, రాజేంద్ర, కాంతయ్య, శ్రీదేవి, శ్రీలక్ష్మీ, పీడీ దేవసుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా..



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1985–86 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం బీరువాతో పాటు ఎత్తును కొలిచే స్టాడియో మీటర్‌ను అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో, హెచ్ఎం నరేందర్‌కు పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లక్ష్మీ నారాయణ, మగ్గిడి నర్సయ్య, నల్లన్న రామా గౌడ్, వినోద్, సింగం గిరి, గాండ్ల భూమేష్, కొలిప్యాక మల్లయ్య, మేర కిషన్, శ్రీపాద కృష్ణ, బార్ల మల్లేష్, దేగాం మల్లయ్య, సుదర్శన్, నారాయణ, పీడీ గటడి రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాడీ బిల్డింగ్ చాంపియన్‌కు సన్మానం



రుద్రూర్ : బోధన్ డివిజన్‌లో బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన పోతంగల్ గ్రామానికి చెందిన వర్ని దీపక్‌ను మంగళవారం వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గోల్డెన్ జిమ్‌లో దీపక్‌కు తర్ఫీదు ఇచ్చి చాంపియన్‌గా తీర్చిదిద్దిన జిమ్ నిర్వాహకులు పబ్బ శేఖర్‌ను వారు అభినందించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు శాంతీశ్వర్ పటేల్ , శివకుమార్ పటేల్ కుశాల్ పటేల్ , దిగంబర్ పటేల్ ప్రకాష్ పటేల్ రాజ్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీంకు సమాచారం ఇవ్వాలి

ఆర్మూర్: ఎవరైనా మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీ టీం కానిస్టేబుళ్లు, విఘ్నేష్, సుమతిలు అన్నారు. పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో షీటీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. విద్యార్థినులు, ఉద్యోగినులు, మహిళలు ఈవ్‌టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినుల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రిన్సిపాల్ నవీన్ యాదవ్, వైస్ ప్రిన్సిపల్ రాకేష్, అధ్యాపకులు అర్చన, నవనీత, సుమలత పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సౌర విద్యుత్

- డొంకేశ్వర్ మండలంలో 47 భవనాలు గుర్తింపు
- ప్రభుత్వానికి నివేదిక పంపిన అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్): అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ (సౌర) విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలతో ఇటీవల పంచాయతీరాజ్, ట్రాన్స్‌కో శాఖల అధికారులు ఇటీవల సర్వే నిర్వహించారు. డొంకేశ్వర్ మండలంలో మొత్తం 47 ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించిన అధికారులు ప్రభుత్వానికి వివరాలను నివేదించారు. ఇందులో 19 ప్రభుత్వ పాఠశాలలు, 13 గ్రామ పంచాయతీలు, 7 మహిళా భవనాలు, 5 ఆరోగ్య కేంద్రాలు, మిగతావి సబ్ స్టేషన్లు, రెవెన్యూ, వెటర్నరీ భవనాలున్నాయి. సర్వేలో భవనాల పరిస్థితితో పాటు భవనం ఎక్కుడుంది? అది అద్దెదా? సొంతదా? దాని స్లాబు ఏరియా ఎంత? అనే వివరాలను సేకరించారు. అలాగే కార్యాలయానికి అధికారి ఎవరు? వారిపేరు, ఫోన్ నంబరుతో సహా ప్రభుత్వానికి పంపించారు.



డొంకేశ్వర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

కరెంట్ బిల్లుల భారం తగ్గించడానికి...

ప్రభుత్వ కార్యాలయాలు కరెంట్ కనెక్షన్‌తోనే నడుస్తున్నాయి. ప్రతి నెలా కరెంట్ బిల్లులు చెల్లించడం కార్యాలయాలకు కష్టంగా మారింది. గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లాంటి భవనాలకు బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గించడానికి ప్రభుత్వం సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. సౌర విద్యుత్ కార్యాలయాలకే కాకుండా ఉత్పత్తిని పెంచి ట్రాన్స్‌కోకు విక్రయించాలనే ఆలోచన కూడా చేస్తున్నారు.

సర్వే పూర్తయింది



ప్రభుత్వ ఆదేశాలతో మండలంలో సోలార్ ఏర్పాటు చేసే ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించాం. సర్వేపూర్తయింది. ఫార్మాట్ ప్రకారం వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి పంపించాం. ప్రభుత్వ భవనాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గుతుంది.

– లక్ష్మీప్రసాద్, ఎంపీడీవో, డొంకేశ్వర్

భక్తి భావంతో ఉత్సవాలను నిర్వహించాలి

నవీపేట : భక్తి భావంతో ప్రశాంతంగా గణపతి ఉత్సవాలను నిర్వహించాలని నిజామాబాద్ ఏసీపీ వెంకట్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీజేలతో డ్యాన్సులకు ప్రాధాన్యతనివ్వకుండా భక్తి పాటలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, తహశీల్దార్ వెంకట రమణ, నార్త్ టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి, ట్రాన్స్‌కో ఏఈలు ఆనంద్, శ్రీనివాస్, గణేష్ మండలిల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

ఆర్మూర్: ఈనెల 27 నుంచి జరిగే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. నందిపేట మండలం వెల్మల్ గ్రామంలోని మున్నూర్ కాపు సంఘంలో గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్, శ్రీరామ్, నిర్వాహకులు, యువకులు కోరారు. ఆర్మూర్ లో గూండ్ల చెరువు వద్ద మినిట్యాంక్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాగా, పదిఫీట్ల లోపు గల వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించి నిమజ్జనం చేయాలని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణగౌడ్ అన్నారు. ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పట్టణ, గ్రామంలోని గణేశ్ మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్ యాప్‌లో మండపాలకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలన్నారు.

మాక్లూర్: గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నార్త్‌జోన్ సీఐ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఎస్సై రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన శాంతి కమిటీ సమావేశానికి నార్త్‌జోన్ సీఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ముళ్లపొదలు తొలగించిన అధికారులు



సాక్షి ఎఫెక్ట్..

వేల్పూర్: ముళ్లపొదల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అనే శీర్షికతో ఈనెల 18న ప్రచురితమైన కథనానికి ట్రాన్స్ కో అధికారులు స్పందించారు. వేల్పూర్ మండల కేంద్రంలో పోచమ్మగుడికి వెళ్లేదారిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను జేసీబీతో అధికారులు తొలగించారు. పోచమ్మగుడి వద్ద నుంచి వచ్చే తాగునీటి పైపులైనుకు అక్కడ ఉన్న లీకేజీకి తొందరగా మరమ్మతులు స్థానికులు చేయాలని కోరుతున్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

మాక్లూర్/కమ్మర్‌పల్లి/రుద్రూర్/బాల్కొండ : పీఆర్టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న తలపెట్టిన ఉపాధ్యాయుల మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గడ్డం నగేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మదన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో ధర్నాకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో, రుద్రూర్, కోటగిరి, బాల్కొండ మండల కేంద్రాల్లో మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను పీఆర్టీయూ నాయకులు ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓపీఎస్ పునః రుద్ధరించాలని కోరారు. పీఆర్టీయూ కమ్మర్‌పల్లి మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పొద్దుటూరి చంద్రశేఖర్, అంజాద్ సుల్తాన్ రుద్రూర్ పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు విఠల్ రెడ్డి, దస్తగిరి, రమేష్, శంకర్, ఎంఈవో శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కేవీ గంగరాజు, శానం సాయిలు, బాల్కొండ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రతాప్ రెడ్డి నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మదన్‌పల్లిలో మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యార్థులు కష్టపడి చదవాలి



మాట్లాడుతున్న పార్థసారథి

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ ప్రశాంత ఐఏఎస్ అధికారి పార్థసారథి అన్నారు. ఆర్మూర్‌లోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం చిట్ల ప్రమీల జీవన్‌రాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాస్ఫూర్తి కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యకు ఇచ్చే ప్రాధా న్యత వంటి అంశాలపై మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థులకు ఎస్సీఆర్టీ రిసోర్స్ పర్సన్ల ద్వారా ఓరియంటేషన్ క్లాసులు నిర్వహించారు. అనంతరం రాంమందిర్, బాలుర, బాలికలకు చెందిన 9 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాలియా, డీఈవో అశోక్‌కుమార్, తహసీల్దార్ సత్యనార యణ, ఎంఈవో రాజగంగారం, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు అందజేత

బోధన్/రుద్రూర్ : కోటగిరి మండలం యాద్గార్‌పూర్ గ్రామవాసి, ఆంజనేయ స్వామి ఆలయ అర్చకుడు జంగం శివ స్వామి, బోధన్‌కు చెందిన జ్యోతిష్య శాస్త్ర నిపుణుడు డాక్టర్ యోగిరాజ్ గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు వేడుకల్లో వీరికి ఈఅవార్డులను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన యువకులను అవార్డుకు నిర్వాహకులు ఎంపికచేయగా, అందులో వీరికి ఈఅవార్డు దక్కింది.



అవార్డు అందుకుంటున్న యోగిరాజ్ వైద్య

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బీజేపీ నాయకులు మంగళవారం ప్రారంభించారు. బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొత్తూరు గిరీష్, ఓబీసీ మండల అధ్యక్షుడు మల్లయ్య, ఉపాధ్యక్షుడు అరుణ్, బూత్ అధ్యక్షుడు సురేష్ గౌడ్, సుభాష్, గంజి రామకృష్ణ తదితరులున్నారు.



నేటి చిత్రం

రోడ్డు బాగు చేయండి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లోగల మోడల్ స్కూల్‌కు వెళ్లేదారి గుంతలమయంగా మారింది. దీంతో వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మతులు చేసి నీరు నిలువ లేకుండా చూడాలని, అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయించాలని కోరుతున్నారు. – సురేష్, పెర్కిట్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

అధికారులు పంటలను పరిశీలించాలి

రెంజల్(బోధన్): భారీ వర్షాలతో నీట మునిగిన పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్ వ్యవసాయాధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో వరద నీటి ఉధృతిని మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అవసరమైతే స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారం తీసుకోవాలన్నారు. వరద నీటితో నీట మునిగిన పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయ్, రాములు, గయాసోద్దీన్, ఖలీంబేగ్, నర్సయ్య, ఒడ్డెక్క మోహన్, నితిన్, సిరాజ్‌బేగ్, అసాని అనీల్, రమేష్, సురేందర్‌గౌడ్, సాయిబాబగౌడ్, పోచయ్య, ఫుల్కన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



కందకుర్తి వద్ద వరద నీటిని పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

నీట మునిగిన పంటల పరిశీలన

బోధన్: మంజీరలో నీట మునిగిన పంటలను సాలూర మండలంలోని మందర్నా, హున్సా, ఖాజాపూర్ గ్రామాల శివారులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్ రెడ్డి, మండల నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రావుభా గంగాధర్, నాయకులు చిద్రపు సాయి, వెంకట్, వైజనాథ్ పాటిల్, మోహన్ దేశాయ్, భజరంగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందర్నాలో పర్యటించిన ఎంపీడీవో

బోధన్: మంజీర నది తీరాన ఉన్న సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ పర్యటించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి మంజీర నదిలో వరద పరిస్థితిని పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలని సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరిగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

సంఘాల ఏర్పాటుతో ప్రత్యేక సదుపాయాలు

వేల్పూర్: వృద్ధులకు మహిళా సంఘాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించబోతోందని ఐకేపీ సీసీ ఏడెల్లి రవి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహిళా సంఘాలలో లేని వృద్ధులకు బొట్టుపెట్టి సంఘాలకు ఆహ్వానం కార్యక్రమం నిర్వహించారు. వికలాంగులు, 15 ఏళ్ల నుంచి 19 ఏళ్ల గల కిశోర బాలికలకు కూడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, వికలాంగులు, కిశోర బాలికలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏలు అన్నపూర్ణ, మాధురి, లావణ్య, కావ్య, మానస, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో వృద్ధుల సంఘంతో ఐకేపీ సీసీ రవి

సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్స్‌పై అవగాహన

బోధన్ : మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని డిప్యూటీ డీవో ఆఫీస్ మీటింగ్ హాల్‌లో జిల్లా సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్స్ అంశంపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సైన్స్ అధికారి కిషన్ మాట్లాడుతూ సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డు నామినేషన్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు జూన్ 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు సమయం ఉంటుందని తెలిపారు. ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి తప్పని సరిగా ఐదు నామినేషన్లను అప్‌లోడ్ చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఐడియా బాక్స్‌ను ఏర్పాటు చేసి సంబంధిత ప్రాజెక్టులను ఆన్‌లైన్ చేయాలన్నారు. ఎంఈవో నాగయ్య, ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి కిషన్

సమస్యలపై ఉద్యమిస్తాం

నవీపేట: ప్రజా సమస్యలపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కూడాల స్వామి పేర్కొన్నారు. ఈనెల 23న బోధన్‌లో జరిగే మహాగర్జన సభను జయప్రదం చేయాలని మండలంలోని కమలాపూర్, నాగేపూర్, ఫకీరాబాద్, మోకన్‌పల్లి, కమలాపూర్ గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. 23న బోధన్‌లో జరిగే మహాగర్జన సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు బయ్య సతీష్, నాయకులు తదితరులున్నారు.

సంక్షిప్తం

రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీగా ప్రవీణ్ మహరాజ్



బోధన్‌రూరల్: తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీగా బోధన్‌కు చెందిన హనుమాన్ మందిర్ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహరాజ్ నియమాకం అయ్యారు. వరంగల్‌లో మంగళవారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవంలో రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

వీర శైవ లింగాయత్ సమాజ్ కార్యవర్గం ఎన్నిక



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం వీర శైవ లింగాయత్ సమాజ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమి టీ అధ్యక్షునిగా ఎం. శివకుమార్ పటేల్, ఉపాధ్య క్షుడిగా ఎం. నాగేంద్ర పటేల్ , ప్రధాన కార్యదర్శిగా జంగం దత్తు మహరాజ్, కోశాధికారిగా లక్ష్మణ్ పటేల్, సంయుక్త కార్యదర్శిగా మారుతి పటేల్‌ను ఎన్నుకున్నారు. సీనియర్ సభ్యులు ప్రకాష్ పటేల్, శాంతిశ్వర్ పటేల్, కుశాల్ పటేల్, డిగంబర్ పటేల్, విశ్వంబర్ పటేల్, నితిన్ పటేల్, రాజ్ కుమార్ సంతోష్ , శివ కుమార్ పటేల్, సంజు , ఓమన్న పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ టీచర్లకు అవార్డులు

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో ఉత్తమ ఉర్దూ టీచర్లకు అవార్డులను అందజేశారు. వారిలో జిల్లా నుంచి 18 మంది టీచర్లు ఎంపికయ్యారు. మోస్రా పాఠశాలకు చెందిన సర్వర్ హైమద్ జిల్లా కేంద్రంలోని సతీష్ నగర్‌కు చెందిన ఎండీ ఫజుల్లా ఖాన్, మక్బూల్ హుస్సేన్, ఆర్మూర్ బాలుర పాఠశాలకు చెందిన అస్మ నసీమ్, మాక్లూర్ పాఠశాలకు చెందిన అంజాద్ ఉల్లా, జానకంపేట పాఠశాలకు చెందిన మీర్జా అసన్ బేగ్, ఆర్మూర్‌లోని జిరాయత్ పాఠశాలకు చెందిన సాదియా తబస్సుం, జిల్లా కేంద్రంలోని హబీబ్ నగర్ పాఠశాలకు చెందిన మహమ్మాది షాహిన్, సాటాపూర్ పాఠశాలకు చెందిన ఫౌజియా తస్లీమ్, ఫతేపూర్ పాఠశాలకు చెందిన అల్తాఫ్ ఉద్దీన్ ఫర్వేజ్ ఉన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని వాటర్ ట్యాంక్ పాఠశాలకు చెందిన రఫియా సుల్తానా, పోతంగల్ పాఠశాలకు చెందిన అబ్దుల్ ఖాదర్, కసాబ్‌గల్లి పాఠశాలకు చెందిన రజియా సుల్తానా, రుద్రూరు పాఠశాలకు చెందిన సయ్యద్ యూసుఫ్, సాటాపూర్ పాఠశాలకు చెందిన సిద్ధికి బేగం టీచర్లు అవార్డులు అందుకున్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బోధన్ టౌన్/ బోధన్‌రూరల్ : పట్టణంలోని శ్రీ నగరేశ్వర, శ్రీ వాసవికన్యకా పరమేశ్వరీ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణ బహుళ ఏకాదశి సందర్భంగా మంగళవారం అమ్మవారికి అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్ లు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

బోధన్ టౌన్ : పట్టణంలోని 38వార్డులలో గల రోడ్లు, డ్రెయినేజీలు, శానిటేషన్ విషయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు మంగళవారం బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. 35,12, వార్డులలో రోడ్ల పైన గుంతలను పూడ్చాలని, ఇళ్ల మధ్యలో నిలిచి ఉన్న నీటిని తొలగించాలని కోరారు. దీంతో దోమలు ఎక్కువై ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని వాపోయారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పెర్క రామకృష్ణ, కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్, శంకర్, అబ్దుల్ రహీం అత్తారి తదితరులున్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఆర్మూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి బి.దేవారం అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం ఈనెల 25, 26వ తేదిల్లో మహబూబ్‌నగర్‌లో జరిగే ఏఐయుకేఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, బాబన్న, దామోదర్, కిషన్ గంగన్న పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేయాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయాలని యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, బీవీఎం విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సాయి వొకేషనల్ కళాశాలలో విద్యార్థి సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఆర్మూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందన్నారు. యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సిద్దాల నాగరాజు, నరేందర్, బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

బోధన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యల పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు విమర్శించారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతపడిన ఉన్న బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెరిపించి నడిపించేందుకు రెండు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం లేదన్నారు. పార్టీ ఏరియా కార్యదర్శి శంకర్‌గౌడ్, ప్రతినిధులు గంగాధర్, కుమార స్వామి, జంగం గంగాధర్, బాలయ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.